
నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com

17 వ వసంతంలోకి

మెదక్



సంగారెడ్డి



సిద్ధిపేట




సోమవారం 20 నవంబర్ 2023


## గ్రామ గ్రామాన గులాబీ పండుగ..!

–డిసెంబర్ 3 తర్వాత అధికారం మాదే






వివరాలు 4లో


## ప్రతి ఇంట బిఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలు

– కాంగ్రెస్‌కు ఓటేస్తే 3 గంటల కరెంటు

– సుడా ఛైర్మన్ రవీందర్ రెడ్డి




వివరాలు 5లో


## కారుకు వస్తే... చీకటి పాలన..!

- చేయి వస్తే... జీవితాల్లో వెలుగులు
- ఆరు గ్యారంటీలు... ప్రజాభివృద్ధికే..!

: కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రశేఖర్




వివరాలు 8లో


# బీఆర్ఎస్ అభ్యర్థి... సతీష్ కుమార్ ఎన్నికల ప్రచారం

- చెక్ డ్యాముల నిర్మాణంతో పుష్కలంగా నీళ్లు, కోనసీమను తలపిస్తున్న కోహెడ మండలం
- నియోజకవర్గంలో ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ ,అభివృద్ధి ఫలాలు అందాయి
- ఎలక్షన్లప్పుడే కనబడే ప్రతిపక్ష పార్టీల నాయకుల మాటలు నమ్మకండి, అభివృద్ధి చేశా ఆశీర్వదించండి
- మీసేవకే నా జీవితం అంకితం.. హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి సతీష్ కుమార్





కోహెడ మేజర్ న్యూస్:కోహెడ మండలంలో సముద్రాల, నాగ సముద్రాల, బత్తులవానిపల్లి, బస్వాపూర్, ఆరేపల్లి, పోరెడ్డి పల్లె, గుండారెడ్డి పల్లె గ్రామాలలో హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి సతీష్ కుమార్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు అడుగడుగునా ప్రజలు సతీష్ కుమార్ కు బ్రహ్మరథం పడుతూ, మంగళహారతులతో, బతుకమ్మలు, బోనాలతో, డప్పుచప్పులతో, కోలాటాలతో స్వాగతం పలుకుతున్నారు పూల మాలలు వేసి, శాలువాతో సన్మానించి అభిమానాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ కోహెడ మండలం మోయతుమ్మెద వాగుపై పోరెడ్డిపల్లి, ఆరపల్లి, కూరెళ్ళ, తంగళ్ళపల్లి, వింజపల్లి, వరికోలు, విజయనగర్ కాలనీ, నకిరెకొమ్ముల గ్రామాలలో 8 చెక్ డ్యాములు 61 కోట్ల వ్యయంతో నిర్మించుకున్నామని, వాటి నిర్మాణంవల్ల, భూగర్భ జలాలు పెరిగి మండలంలో వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని పుష్కలంగా పంటలు పండుతున్నాయని కోహెడ మండలం మరో కోనసీమను తలపిస్తుందని సతీష్ కుమార్ ఆనందం వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో 60 ఏళ్ళు పాలించిన కాంగ్రెస్ అలాగే బిజెపి పార్టీలు అప్పుడు ఎందుకు అభివృద్ధి చేయలేదు వాగుల్లో నీళ్లు సముద్రంలో వృధాగా కలిసిపోయేవి, చెరువుల మరమ్మత్తులు లేక చుక్క నీరు లేక బావుల్లో నీరు ఉండేది కాదు, తెలంగాణ రాష్ట్రంలో అవసరమైన చోట ఆనకట్టలు కట్టి నీటిని నిలువ చేసుకున్నామని,కేసిఆర్ కాళేశ్వరం, రంగన్నసాగర్, మల్లన్న సాగర్, పాలమూరు ప్రాజెక్టు వంటి ప్రాజెక్టులను కట్టి వృధాగా పోయే నీటిని పంట పొలాలకు మళ్ళించాడని అలాగే హుస్నాబాద్ నియోజకవర్గానికి తలమానికమైన 1,06,000 ఎకరాలకు సాగునీరు అందించే బృహత్తరమైన గౌరవెల్లి ప్రాజెక్టును నిర్మించామని, పర్యావరణ పరిరక్షణ కేసు విచారణ పూర్తయి ఎన్నికలు పూర్తయిన తర్వాత సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభిస్తామని గోదావరి నీళ్లను హుస్నాబాద్ గడ్డపై పోయిస్తానని సతీష్ కుమార్ తెలిపారు. రాష్ట్రఅభివృద్ధిపై, సంక్షేమంపై ప్రతిపక్ష పార్టీలకు అవగాహన లేదు అధికారమే పరమావధిగా వారు పనిచేశారు,


వివరాలు 2లో


## కేసీఆర్ హయంలో... కరువు కనుమరుగు.. ఉపాధి పరుగు

- సొంతింటి కళను నేరవేర్చేందుకే గృహలక్ష్మి
- అభివృద్ధి సంక్షేమంలో తెలంగాణ రోల్ మోడల్
- మాణిక్ రావును భారీ మెజారిటీతో గెలుపిదాం
- బిఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షుడు తట్టు నారాయణ



జహీరాబాద్, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో గత 60 సంవత్సరాల్లో చేయలేని పని బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి చేసిందని జహీరాబాద్ మండల పార్టీ అద్యక్షుడు తట్టు నారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె పల్లెనా పల్లేర్లు మొలిచే తెలంగాణ లోనా, పల్లె కన్నీరు పెడుతుందో కనిపించని కుట్రల అమ్మా తెలంగాణమా.. ఆకలి కేకల రాజమా..? అంటూ ప్రజా వాగ్గేయ కారులు... నాటి తెలంగాణ ప్రజల కన్నీటి గాథలను కళ్లకు కట్టారని, రైతుల కష్టాలపై గళమెత్తారని, నాడు వలసలు ఎట్లుండె..? పల్లె అస్థిత్వం ఎట్లుండె..?

# బీఆర్ఎస్ అభ్యర్థి... సతీష్ కుమార్ ఎన్నికల ప్రచారం



*మొదటిపేజీ తరువాయి...*

ఉమ్మడి రాష్ట్రంలో మన దుస్థితిని చూసి కేసిఆర్ ప్రాణాలకు తెగించి, కొట్లాడి తెలంగాణ తెచ్చాడు వేలమంది బలిదానాలు చేసుకున్నారు, పది సంవత్సరాల నుండి తెలంగాణలో అభివృద్ధి కళ్ళకు కనపడుతుంది,ఇప్పుడిప్పుడే బాగుపడుతున్నాం మూడవసారి బీఆర్ఎస్ పార్టీని గెలిపించండి ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగుతుంది, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతుబంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి, 24 గంటల కరెంటు, ప్రతి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాలు, పంటలకు గిట్టుబాటు ధర అందిస్తున్నామని,జన రంజకమైన 2023 బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో కేసిఆర్ ప్రకటించారని ఇప్పటికే తలసరి ఆదాయంలో, ప్రజా సంక్షేమ పాలనలో దేశానికే ఆదర్శంగా ఉన్నాం. ప్రతిపక్ష పార్టీల నాయకుల కల్లబొల్లి,మాటలకు వారి కుట్రలకు బలి కావద్దని ప్రజలను వేడుకుంటున్నాను ఈనెల 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ, హుస్నాబాద్ ఎమ్మెల్యేగా మూడవసారి భారీ మెజారిటీతో గెలిపించాలని అక్కలకు,అన్నలకు, తమ్ముళ్లకు, యువకులకు పేరుపేరునా సతీష్ కుమార్ పిలుపునిచ్చారు.

# రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం

## – దుబ్బాక ఎమ్మెల్యే బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు



రాయపోల్, మేజర్ న్యూస్:సాధారణ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాయపోల్ మండల పరిధిలో టెంకంపేట్, ఎల్కల్, బేగంపేట్ ,గ్రామాలలో ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా దుబ్బాక ఎమ్మెల్యే బిజెపి పార్టీ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దుబ్బాక ఎమ్మెల్యే బి జె పి పార్టీ అభ్యర్థి రఘునందన్ రావు మాట్లాడుతూ దుబ్బాక అభివృద్ధి పై మొసలి కన్నీరు కారుస్తున్న మంత్రి హరీష్ రావు, దుబ్బాక కు రావాల్సిన నిధులను అడ్డుకున్న ప్రగతి నిరోధకుడని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే నిధుల కింద రెండు సంవత్సరాలనుండి 10 కోట్ల నిధులు వస్తే రఘునందన్ రావు కి పేరు వస్తుందని అడ్డుకొని, దుబ్బాక అభివృద్ధి కి ఆటంకం కలిగించి ఇప్పుడు ఎన్నికలలో వచ్చి కల్లిబొల్లి మాటలు చెప్పి ఓట్లు కోళ్లగొట్టడానికి వస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ గ్యారంటీలా పేరుతో వస్తుందని ప్రజలు నమ్మి మోసపోవద్దని సూచించారు. దుబ్బాక లో 40 సంవత్సరాలనుండి కాంగ్రెస్ ఒక్క సారి మాత్రమే గెలిచిందని అన్నారు. రేషన్ కార్డు ఇవ్వనోళ్లు, డబుల్ బెదురూమ్ లు ఇవ్వని వాళ్ళు ప్రచారానికి వస్తే నీలాదియాలని పిలుపునిచ్చారు. పేద ప్రజల గొంతుకగా కొట్లాడుతున్న రఘునందన్ రావు ని మరో సారి ఆశీర్వదించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మాదాస్ వెంకట్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి మండల ప్రచార కార్యదర్శి భాగన్నగారి రవీందర్ రెడ్డి, టెంకంపేట గ్రామ సర్పంచ్ సత్తవ్వ యాదగిరి, ఉప సర్పంచ్ బీరయ్య, మండల ఉపాధ్యక్షులు వెంకటేష్ గౌడ్, ఎస్సీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి గజ్వేల్ రామచంద్రం, బిజెపి సీనియర్ నాయకులు నీల స్వామి, సున్నకోట నరేష్, గల్వ సంతోష్ రెడ్డి, నాయకులు రాయపోల్ మాజీ సర్పంచ్ సింగర్ బోయిన స్వామి, అందిపూర్ రాజు గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేసీఆర్ హయంలో... కరువు కనుమరుగు..!

## ఉపాధి పరుగు

*మొదటిపేజీ తరువాయి...*

కూలన్న బ్రతుకు ఎట్లుండె..? డ్రైవర్ అన్న కుటుబం ఎట్లుండె. .? తలుచుకుంటే గుండె ముక్కలైతది కదూ... కానీ ఉద్యమ లక్ష్యం నీళ్లు, నిధులు, నియమాలు, కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఉద్యమ రథసారథి కేసీఆర్ తెలంగాణ పగ్గాలు చేపట్టిన తరువాత వ్యవసాయం, సాగునీటి రంగంపై ధ్రుష్టి సారించి, వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు తీసుకోచ్చారని బిఆర్ఎస్ సీనియర్ మండల పార్టీ అద్యక్షుడు తట్టు నారాయణ పేర్కొన్నారు. మిషన్ కాకతీయ పథకం అమలు చేసి చెరువులను ప్రతిష్టం చేశారని, తూములు, పంట కాలువలకు మరమ్మతులు, చేయించారని, నదులపై ప్రాజెక్టులు, వాగులపై వీలైన ప్రతి చోట చెక్ డ్యామ్ లు నిర్మించారని గుర్తు చేశారు. మరో వైపు వానలు కురువడంతో కూలీలకు పుష్కలంగా పని దొరుకుతుందని, వ్యవసాయం రంగంపై ఆధారపడిన ట్రాక్టర్ డ్రైవర్లు, హార్వేస్టర్ల నిర్వహకులకు ఏడాదంత ఉపాధి దొరుకుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి సీఎం కేసీఆర్ శ్రీ రామరక్ష అని, అభివృద్ధి సంక్షేమ పథకాలలో తెలంగాణ రోల్ మోడల్ అని, ప్రాజెక్టులు, చెక్ డ్యామ్ ల నిర్మాణంతో సాగు నీటి కొరత తీరిందన్నారు. ప్రతి పేద వాడికి సొంతింటి కలను నేరవేర్చేందుకు ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకాన్ని ప్రవేశ పెట్టిందని, ఖాళీ స్థలం ఉన్న వారికి గృహలక్ష్మి పథకంతో రూ. 3లక్షల పథకాన్ని అమలు చేసిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కరువు లేని రాష్ట్రం చేయాలనే తపనతో సీఎం కేసీఆర్ ప్రభుత్వం అభివృద్ధే లక్ష్యంగా శ్రమిస్తున్నారని, లేని పోని మాటలతో ప్రజలను మభ్యే పెట్టేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బిఆర్ఎస్ చేసిన అభివృద్ధి ప్రతి గడప గడపకు తీసుకేళ్తున్నామని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కె.మాణిక్ రావును భారీ మెజారిటీతో గెలుపించుకుంటామని, ఏదిఏమైనా జహీరాబాద్ గడ్డపై బిఆర్ఎస్ జెండా ఏగర వేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# అందోల్ ఎమ్మెల్యేకు ఐదేళ్లకు గుర్తొచ్చిన జర్నలిస్టులు

- కొత్త నాటకానికి శ్రీకారం చుట్టిన అధికారపార్టీ
- వెనక్కు తగ్గేది లేదు అంటున్న జర్నలిస్టులు

టేక్మల్ సూర్య మేజర్ న్యూస్ . జరలిస్టు రాష్ట్ర నాయకుడిగా పేరొంది.. అదే కోటాలో ఎమ్మెల్యేగా పదవి తెచ్చుకున్న ఆందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ కు జర్నలిస్టులు ఐదేళ్లకు గుర్తొచ్చారు. మద్దతు ఇవ్వం అని జర్నలిస్టుల భారీ షాక్... విలేకరులకు సొంత ఇంటి స్థలాన్ని సమకూర్చుకపోగా విలేకర్ల సేవలను వినియోగించుకొని నిర్లక్ష్యాన్ని చూపడం పట్ల నియోజకవర్గ జర్నలిస్టులు ఐక్యతను చాటి ముందుకు సాగారు. మా సమస్యలు పరిష్కరించిన నాయకునికి మా సంపూర్ణ మద్దతు ప్రకటిస్తామంటూ చేతులు కలిపారు. ఆందోల్ నియోజకవర్గం లోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయించడంలో నిర్లక్ష్యం చూపినందుకు టేక్మాల్, అల్లాదుర్గం,రేగోడు ,వట్టిపల్లి ,జోగిపేట్ మండల జర్నలిస్టులు నిరసనగలం ఎత్తారు. ఆందోల్ నియోజకవర్గనీలోని మండలాల జర్నలిస్టులకు నమ్మించి తీవ్ర అన్యాయం చేశారని సీనియర్ జర్నలిస్టులు అంటున్నారు. ఎన్నికల ముందు జర్నలిస్టుకు మద్దతు ఇచ్చాం గద్దెనెక్కినాక మా యూనియన్ కాదు మా మనిషివి కాదు అంటూ వేరు చేయడం ప్రారంభించి తనకు అనుకూలంగా ఉన్న వారికి మాత్రమే ఇళ్ల పట్టాలను అందజేసి సీనియర్ జర్నలిస్టులకు సైతం అన్యాయం చేశారని అన్నారు . ఇక నమ్మి మోసపోవద్దని తిరుగుబాటు షురూ చేశారు. జర్నలిస్టులు ఏకతా టిపై ఉండి తమ హక్కుల కోసం పోరాడాలని అన్నారు. స్థానిక నినాదంతో జర్నలిస్టుల మద్దతుతో ప్రజల్లోకి వచ్చి నా అందోల్ ఎమ్మెల్యే జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారని ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ,అన్నీ రకాల సౌకర్యాలు కల్పిస్తా మని, వారి హక్కులను నెరవేరుస్తా మని చెప్పినప్పటికీ ఆందోల్ ని యీజకవర్గం ఎమ్మెల్యే క్రాంతికి రణ్ జర్నలిస్టుల హక్కుల విస్మరించి తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు. గత ఎన్నికల సమయనీలో నేను ఒక జర్నలిస్టు వృత్తి నుండి వచ్చానని మన కుటుంబం ఒకటేనని అందరికి న్యాయం జరిగేలా అన్నీ విధాలా ఆదుకుంటా నని తిరిగి ఎన్నికలు వచ్చేదాక కాలయాపన చేస్తూ నమ్మించి మోసం చేశారన్నారు. కొన్ని మండలాల్లో తమకు నచ్చిన వారికి ఇళ్ల స్థలా లను కేటాయించి మరికొందరికి ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో చాలా మంది జర్నలిస్టుల హక్కులను కాలరాస్తున్నారని జర్నలిస్టు నాయకులు తెలిపారు. జర్నలి స్టులు ఏకమై సమావేశం నిర్వహించడంతో జిల్లాల్లో హాటాపిక్ గా మారింది. ఒక జర్నలిస్టుగా ఉండి ఎమ్మెల్యేగా ఎదిగినా జర్నలిస్టుల సంక్షేమం కోసం ఎలాంటి సంక్షేమ పథకాలు మంజూరు చేయకపో వడంతో తోటి జర్నలిస్టులు తీరుగుబాటుకు శ్రీకారం చుట్టారు. మాజీ ఉప ముఖ్యమంత్రి ఆందోల్ కాంగ్రెస్ అభ్యర్థి దామోదర్ రాజనర్సింహ ఐదు మండలాల జర్నలిస్టులు కలిసి తమ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఆయనకి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తామని జర్నలిస్టులు తెలిపారు. ఇటీవల అధికార పార్టీ తీర్థం పుచ్చుకున్న ఓ నాయకుడిచే కొత్త నాటకానికి శ్రీకారం చుట్టారు. ప్రతి విలేఖరికి 80 గజాల స్థలం మండల కేంద్రంలో ఇస్తామంటూ నమ్మించడం ప్రారంభించారు. అది కాస్త బెడిసి కొట్టడంతో తిరిగి ఈనెల 22వ తారీఖున జర్నలిస్టు లకు ఇంటి స్థలాలను ఇచ్చేందుకు సుముఖంగా ఉన్నాం అందుకు ఒప్పుకుంటేనే ఈ సమావేశానికి రండి అంటూ ఇటీవల పార్టీ తీర్థం పుచ్చుకున్న ఓ నాయకుడు పిలుపునివ్వడం గమనార్హం. ఈ మోసపూరిత మాటలకు ఈసారి మోసపోయేదే లేదు అంటూ జర్నలిస్టులు పట్టుదలతో ఉన్నారు . ఇప్పటివరకు గుర్తుకు రాని జర్నలిస్టులు ఎన్నికలు రాగానే ఎందుకు గుర్తొచ్చారో వారికి తెలియాలని జర్నలిస్టు అంటున్నారు. ఆందోల్ ఎమ్మెల్యేకు జర్నలిస్టు ఎన్నికల ముందు గుర్తుకు రావడం హాస్యాస్పదంగా ఉందని జర్నలిస్టులు అంటున్నారు. ఆందోళన జరుగుతున్న జర్నలిస్టుల మద్దతు రాష్ట్రవ్యాప్తంగా చర్చిన విషయంగా మారుతుంది.

# ఏ గూటి పక్షులు ఆ గూటికేనా?

## జంపింగ్ అయిన నాయకుల క్యాడర్ కన్ఫ్యూషన్

### నాయకులంతా బిఆర్ఎస్‌లోనే ప్రజలు ఎటువైపు.

సూర్య మేజర్ న్యూస్ సంగారెడ్డి / కొండాపూర్ : మండలంలోని బిఆర్ఎస్,కాంగ్రెస్, పార్టీలోకి బిజెపి పార్టీలు త్వరలో 30 తారీఖున జరగబోయే అసెంబ్లీ ఓటింగ్ సమీపిస్తుండడంతో ప్రచారం జోరుగా ఉపన్దుకున్నాయి. మండల పరిధిలోని ఎక్కువ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారు. ఒక్కొక్క గ్రామంలో మూడు గ్రూపులుగా విడిపోయి ఎవరికి వారే ఆధిపత్య ధోరణితో ప్రచారం నిర్వహిస్తున్నారు. స్వపక్షంలోనే విపక్షం అన్నట్టుగా వ్యవహరిస్తూ ఓటర్లను తికమక పెట్టేస్తున్నారు. ఇటీవల మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి భారీగా వలసలు వచ్చాయి. నాయకులు ఎవరికి వారే టిఆర్ఎస్ అభ్యర్థి నీ గెలిపించాలని త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో తమకు మద్దతు తెలపాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల ప్రచారాన్ని పక్కనపెట్టి స్థానిక సంస్థల్లో తమకు మద్దతు తెలపాలని ప్రచారం చేయాలని అభ్యర్థిస్తున్నారు. మరో గ్రామంలో బిఆర్ఎస్ లో ఉద్యమ కాలం నుండి ఇప్పటివరకు పనిచేస్తున్న నాయకులను కాదని పార్టీ మారి వచ్చిన నాయకునికి ప్రాధాన్యత ఇస్తున్నారని పాతవారు లోలోపల కుమిలిపోతూ ప్రత్యర్థి పార్టీకి మద్దతిస్తున్నారు. మండలానికి చెందినటువంటి ముఖ్య నాయకుల గ్రామంలో ఇటీవలే ఎమ్మెల్యే టికెట్ ఆశించి భంగపడ్డ నాయకుడు సాక్షాత్తు మంత్రిగారి ఆధ్వర్యంలోనే టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆ గ్రామంలో నాయకులంతా టిఆర్ఎస్ లోనే ఉన్నారు. ప్రజలు ఎటువైపు ఉన్నారు, తెలియని పరిస్థితి. టిఆర్ఎస్ నాయకుల ప్రచారం గా ప్రదర్శిస్తున్నప్పటికీ లో లోపల కాంగ్రెస్ పార్టీకి ఆదరణ పెరుగుతుందని కాంగ్రెస్ గెలుస్తుంది ఏమోనని సందేహపడుతూ సాక్షాత్తు ప్రచారంలోనే హస్తం గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహిస్తున్నారు. వారి మనసులో ఉన్న మాట చెబుతున్నారా లేక కాంగ్రెస్ పార్టీలో గతంలో పనిచేసినటువంటి కృతజ్ఞతతో చెబుతున్నారా పరిస్థితిలో ప్రచారం నిర్వహిస్తున్నారా అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# 19వ రోజుకు చేరుకున్న

## అయ్యప్ప స్వాముల మహా పాదయాత్ర



సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ నవంబర్ 1 న సాహితీ రాము గురుస్వామి ఆధ్వర్యంలో 21 మంది స్వాములతో శ్రీ నవరత్నాలయదేవస్థానం నుండి శబరిమల మహాపాదయాత్ర బృందం ప్రారంభించి నేటితో 19 రోజులకు చేరుకుంది అలాగే విజయవంతం గా 550 కిలోమీటర్స్ పూర్తి చేసుకొని నిర్విఘ్నంగా కర్ణాటక రాష్ట్రం బెంగళూరు నుంచి పాదయాత్ర కొనసాగుతుంది ఇంకా 750 కిలోమీటర్లు ఆ హరి హర పుత్రుని దివ్యమైన ఆశీస్సులతో పాదయాత్ర నిరాటంకంగా కొనసాగాలని వేడుకుంటున్నాం. లోక కళ్యాణం కోసం ప్రజలంతా సుఖశాంతులతో జీవించాలని ఈ పాదయాత్ర కొనసాగుతున్నదని తెలిపారు.

### 500 కిలోమీటర్లు చేరుకున్న అయ్యప్ప దీక్ష దారుల పాదయాత్ర



సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి నుంచి శబరిమల శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం వరకు సాహితీ రాము గురుస్వామి ఆధ్వర్యంలో చేపట్టిన మహా పాదయాత్ర ఆదివారం 500 కిలోమీటర్ల మైలురాయిని చేరుకుంది. నవంబర్ 1వ తేదీన 21 మంది అయ్యప్ప దీక్ష దారులతో సంగారెడ్డి నుంచి పాదయాత్రను ప్రారంభించారు. శబరిమల లోని అయ్యప్ప స్వామి దేవాలయం వరకు 1200 కిలోమీటర్ల మహాపాదయాత్ర పూర్తి చేస్తామని సాహితీ రాము గురుస్వామి తెలిపారు.

# ప్రతి ఇంట బిఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలు

**– కాంగ్రెస్‌కు ఓటేస్తే 3 గంటల కరెంటు**

**– సుడా ఛైర్మన్ రవీందర్ రెడ్డి**



సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్: ప్రతి ఇంటికీ బిఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలు అందాయని, కాంగ్రెస్ కు ఓటేస్తే 3 గంటల కరెంట్ మాత్రమే వస్తుందని సుడా ఛైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి అన్నారు.శనివారం మండల పరిధిలోని రావురుకుల,వెంకటాపూర్ గ్రామంల్లో సుడా ఛైర్మన్ మా రెడ్డి రవీందర్ రెడ్డి,సర్పంచులు కవిత రవీందర్, లక్ష్మీ మల్లయ్య ఆధ్వర్యంలో ఎంపీపీ శ్రీదేవి చంద్రరావు, జడ్పిటిసి శ్రీహరి గౌడ్, మండల అధ్యక్షుడు ఎర్ర యాదయ్య, టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం గ్రామంల్లో పురవీధుల గుండా బిఆర్ఎస్ నాయకులు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన మంత్రి హరీష్ రావును భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.కార్యకర్తలు మంత్రి హరీష్ రావు కి 1,50,000 మెజార్టీ లక్ష్యంగా పనిచేయాలని కోరారు. సంక్షేమ అభివృద్ధి ముందుకు సాగాలంటే బిఆర్ఎస్ పార్టీ ని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలో అయిన ఈ విదంగా అభివృద్ధి కాలేదని, తెలంగాణ రాష్ట్రంలో రైతులకు రైతుబంధు, రైతు బీమా,కుల సంఘాలకు భవనాలు ఏర్పరచడం జరిగిందన్నారు.బిజెపికి ఓటు వేస్తే మత ఘర్షణలు సృష్టిస్తుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే మోటార్లకు మీటర్లు పెట్టాల్సి వస్తుందని నాయకులు రైతులకు తెలిపారు. తెలంగాణలో విద్యా,వైద్యంలో సిద్దిపేట ముందంజలో ఉందన్నారు. అనంతరం గ్రామంల్లోని అన్ని కుల సంఘాలు కలిసి హరీష్ రావుకు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానాల పత్రాలను సుడా ఛైర్మన్ మా రెడ్డి రవీందర్ రెడ్డి కి అందించారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యాదగిరి,రాష్ట్ర సీనియర్ నాయకులు శ్రీనివాస్ రావు, ఉప సర్పంచ్ మారెడ్డి శ్రీకాంత్ రెడ్డి,మండల ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు,గ్రామ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ మున్సిపాలిటీలో జోరుగా ప్రచారం

### కెసిఆర్ లక్ష మెజార్టీతో గెలిపించుకుంటాం



తూప్రాన్ మేజర్ న్యూస్ : గజ్వేల్ నియోజకవర్గం నుండి తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలోని కెసిఆర్ నగర్ లో ఇంటింటికి జోరుగా ప్రచారం శనివారం నిర్వహించారు, ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తూ పేదలకు కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలతో పాటు డబల్ బెడ్ రూములు లబ్ధి పొందిన కాలనీలో కారు గుర్తుకు ఓటు వేసి కేసిఆర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని మున్సిపల్ వైస్ ఛైర్మన్ నంద్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు, అలాగే కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందాయని ప్రతి ఒక్కరూ కెసిఆర్ చేసిన సంక్షేమ కార్యక్రమాలు వృద్ధులకు పించిని, కళ్యాణ్ లక్ష్మి షాది ముబారక్, రైతుబంధు రైతు ,బీమా, దళిత బంధు బీసీ బందు అనేక కార్యక్రమాలు చేపట్టిన ఏకైక రాష్ట్ర ముఖ్యమంత్రి దేశంలోనే కెసిఆర్ అని కెసిఆర్ ను మూడోసారి సీఎం గా చేయాలని ప్రతి ఒక్కరూ కెసిఆర్ కార్ గుర్తుకు ఓటు వేసి తొమ్మిది సంవత్సరాల లో గత ప్రభుత్వాలు చేయని పని తొమ్మిది సంవత్సరాల చేసి చూపించిన ఘనత దేశంలోనే నెంబర్ వన్ ముఖ్యమంత్రి అని ఆయన పేర్కొన్నారు, ప్రతి ఇంటికి తిరుగుతూ డబుల్ బెడ్ రూమ్ లబ్ధి పొందిన వారికి కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్ గెలిపించాలని కార్యకర్తలతోని ప్రచారం నిర్వహించారు ,ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, తో పాటు భారీ ఎత్తున బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు,

# చింత ప్రభాకర్ గెలుపే లక్ష్యంగా కృషి చేస్తాం.

### జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు పెద్ద గౌడ్.



సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ : అందరికీ అందుబాటులో ఉండి అభివృద్ధి చేసే నాయకుడు చింత ప్రభాకర్ అని జరగనున్న ఎమ్మెల్యే ఎన్నికలలో చింత ప్రభాకర్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆదివారం నాడు సంగారెడ్డి జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు పెద్ద గౌడ్, కౌన్సిలర్ పిచేరాగడి రేణుక శివ కుమార్ ప్రచార కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమంలో చింత ప్రభాకర్,బి ఆర్ఎస్ నాయకులు శివరాజ్ పారటిల్,రాజేశ్వర దేశ్పాండే, మున్సిపల్ వైస్ ఛైర్మన్ చింత గోపాల్ తో కలిసి పాల్గొన్నారు. సదాశివపేట పట్టణంలోని 14వ వార్డులో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద గౌడ్ మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తి చింత ప్రభాకర్ అన్నని గత ఐదు సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా జగ్గారెడ్డి ఉండి ఏ ఒక్కరిని కలిసిన పాపన్న పోలేదని అభివృద్ధి చేసే చింత ప్రభాకర్ కే ఓటు వేసి బాగా మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో ప టిఆర్ఎస్ నాయకులు రఘు గౌడ్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రచారంలో దూకుడు పెంచిన సంగారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులిమామిడి రాజు



సదాశివపేట మేజర్ న్యూస్: సంగారెడ్డి నియోజకవర్గం సదాశివపేట మండలంలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులిమామిడి రాజన్నగారి ప్రచారం అనంత సాగర్ గ్రామంలో గడపగడపన జన ప్రభంజనం మధ్యన కొనసాగింది. ఈ సందర్భంగా అనంత సాగర్ ప్రజలు పులిమామిడికి బ్రమ్మరతం పట్టారు. ప్రజలందరూ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులిమామిడి రాజన్నగారికి పూర్తి మద్దత్తు ఉంటుందని తీర్మానము చేశారు. ఈ సందర్భంగా రాజన్నగారు మాట్లాడుతూ గౌరవ ప్రధాని నరేంద్రమోదీ గారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం ఎంతగానో అభివృద్ధి చెందిదని కెసిఆర్ గారు తెలంగాణను మేమే అభివృద్ధి చేశామని అబ్బదపు మాటలు చెప్పడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ప్రతి గ్రామానికి కేంద్ర నిధుల ద్వారానే సీసీ రోడ్లు,గ్రామ పంచాయతీ ట్రాక్టర్లు,నర్సరీలు రేషన్ బియ్యం,వాటర్ ట్యాంక్ లు డబల్ బెడ్ నిర్మాణాలలో కేంద్రం వాటా ఎంత అది ఎందుకు చెప్పరు.ఇలా ఒకటా రెండా అన్ని పేర్కొన్నారు. గతంలొ ఇద్దరు నాయకులకు అవకాశం ఇచ్చారు కానీ ఒకరు గెలిచినా మరుసటిరోజు అందుబాటులో లేని పరిస్థితి ఇంకొకరు సంగారెడ్డి నిధులను సిద్దిపేటకు తరలించడంలో సహకరిస్తారు తప్ప నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేసిన దాకలాలు లేవు కాబట్టి ఈ సారి నాకు అవకాశం ఇవ్వాలని కోరుతూ మీకందరికి తెలుసు నేను ఎన్నో రకాలుగా సామాజిక సేవా కార్యక్రమాలు చేసిన విషయం తెలిసిందే. ఈ సారి అందరు కమలం పువ్వు గుర్తుకు ఓటేసి సంగారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి మీ యొక్క అన్ని తోడ్పాటును అందించగలరని పేర్కొన్నారు.ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నరేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విష్ణు వర్ధన్ రెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ నర్సారెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ తోటచంద్ర శేఖర్ , మెదక్ పార్లమెంటు సభ్యులు కోవూరి సంగమేశ్వర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి, ట్రీమెన్ కమిటీ మెంబర్ యం.విష్ణువర్ధన్ రెడ్డి రాష్ట్ర నాయకులు వేణు మాధవ్, బీజేపీ రాష్ట్ర నాయకులు కొండాపురం జగన్, జిల్లా జనరల్ సెక్రెటరీ హన్మంతు రెడ్డి, సీనియర్ నాయకులు పోలవెంకట్, ఓ బీ సి మోర్చ కార్యదర్శి శ్రీశైలం యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి రవీందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సారా కృష్ణ, గీతా సెల్ అధ్యక్షులు కృష్ణ గౌడ్ ,అనంత సాగర్ ఎంపీటీసీ రేణుక – ప్రభాకర్, మండల అధ్యక్షులు అంబదాస్, కొండాపూర్ మండల అధ్యక్షులు సాయి కుమార్ , హరీష్ నామ, వివిధ గ్రామాల బీజేపీ నాయకులు నక్కల శ్రీనివాస్, తిర్మల్ , పిట్టల రవి, జంగన్న, యదన్న, నందు,బొట్టు వెంకన్న, బస్వరాజ్, మరియు చాపల హనుమతు, బంటు రవి, ఖఓఖీ యువసేన నాయకులు హరీష్, రాగం అనిల్, రవికుమార్, సురేష్, రవి, శ్రీనివాస్, నందు, పరమదాసు, గుణాకర్,వెంకట్, చిన్న, సాయి, రామన్న, అంజనేలు, సురేష్, భువన్, శ్రీకాంత్, మాణిక్యం, శ్రీనివాస్, వేణు, నాగ రాజు చిద్రుప్ప మహేష్ మొదలగు వారు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలం లోని ఎనికేపల్లిలొ ఎన్నికల అదివారం నాడు ఎన్నికల ప్రచారంలొ భాగంగా ఈ యొక్క కార్యక్రమనికి ముఖ్య అథితిగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యవ నాయకుడు కే.శ్రీనివాస్ రెడ్డి ఇంటి ఇంటికి వెళ్లి ప్రచారం నిర్వహించడం జరిగింది. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వం గత పది సంవత్సరాల నుండి పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందని అన్నారు మళ్ళీ ఒక్కసారి అవకాశం ఇచ్చి బిఆర్ఎస్ పార్టీ వేసి అందోల్ నియోజవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్ కి ఓటు వేసి గెల్పించాలని వారు కోరారు. ఈయొక్క కార్యక్రమంలొ ఓరంగనగర్ గ్రామ సర్పంచ్ నాగర్జన ,టిజి.విపీ సంగారెడ్డి అధ్యక్షులు యాదగిరి బిఆర్ఎస్ పార్టీ మండల యువ నాయకుడు బస్వరాజ్ పాటిల్,శేఖర్ రెడ్డి, నాగన్ పల్లి సర్పంచ్ మహిపాల్ రెడ్డి ,రామన్న పాటిల్, విజయకుమార్, నరేష్, జంబిగి రత్నారెడ్డి,రఫిక్,రమేష్, అనీల్ రెడ్డి, జగన్, సంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డకు పెద్దన్నగా వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి

## వివాహానికి ఆర్థికసహాయం అందచేత



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ బాలాజీనగర్ వాసీ శాంతిరెడ్డి వెంకటేశ్వరమ్మ దంపతుల కుమార్తె వివాహానికి10,000 రూపాయల ఆర్ధిక సహాయాన్ని అందించిన కాంగ్రెస్ నేత మున్సిపల్ వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బొల్లారం కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు కాటారం శ్రీనివాస్, ,యూత్ కాంగ్రెస్ చంద్రశేఖర్,సతీష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# గ్రామ గ్రామాన గులాబీ పండుగ..!

## –డిసెంబర్ 3 తర్వాత అధికారం మాదే



చిన్నకోడూర్,మేజర్ న్యూస్: ముచ్చటగా మూడోసారి డిసెంబర్ 3 తర్వాత అధికారం మాదేనని.. హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేస్తాడని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాకృష్ణ శర్మ,ఎంపీపీ కూర మాణిక్యరెడ్డి పేర్కొన్నారు.ఆదివారం మండలంలోని మల్లారం, సికింద్లాపూర్ గ్రామాల్లో మండల పార్టీ అధ్యక్షుడు కాముని శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిద్దిపేట శాసన సభ బీఆర్ఎస్ అభ్యర్థి హరీష్ రావు పక్షాన ఎన్నికల ప్రచారం నిర్వహించారు.గ్రామంలో ర్యాలీగా వెళ్లి ఇంటిటా పదేళ్ల ప్రగతి, మ్యానిఫెస్టో వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మంత్రి హరీష్ రావు కృషితో చిన్నకోడూరు మండలం అభివృద్ధిలో ముందు వరుసలో ఉందని హరీష్ రావును లక్షన్నర మెజారిటీతో గెలిపించుకొని ప్రతి గ్రామాన్ని మరింతగా అభివృద్ధి పనులు చేసుకుందామన్నారు. రుణమాఫీపై రైతులు ఆందోళన చెందొద్దని..లక్ష లోపు ఉన్న ప్రతి రైతుకు డిసెంబర్ 3 తర్వాత రుణమాఫీ అవుతుందని తెలిపారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో సబ్బండ వర్గాలకు న్యాయం జరిగిందన్నారు. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఏనాడు రైతులను పట్టించుకున్న పాపనుకోలేదన్నారు. రైతులు ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు అనేకమనీ,కానీ నేడు కాళేశ్వరం ద్వారా సాగు నీరు, 24 గంటలు నాణ్యమైన విద్యుత్ సరఫరాతో వ్యవసాయం పండుగలా మారిందన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు రైతు బంధు, రైతు భీమా ఇస్తున్న ఘనత కేవలం ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందన్నారు.సంక్షేమ పథకాలు అమలులో దేశానికి తెలంగాణ



రాష్ట్రం ఆదర్శంగా ఉందని చెప్పారు. సిద్దిపేట నియోజకవర్గంలో ప్రతీ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్లు తెలిపారు.బీఆర్ఎస్ మళ్లీ అధికారం చేపట్టగానే కొత్త రేషన్ కార్డులు, రేషన్ షాపుల ద్వారా బీపీటీ సన్న బియ్యం,అర్హులైన దళితులకు విడతల వారిగా దళిత బంధు అందజేయనున్నట్లు తెలిపారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి హరీష్ రావుని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్ పర్సన్ కొండం వనిత,వైస్ ఎంపీపీ కీసరి పాపయ్య, పిఏసిఎస్ చైర్మన్లు బొడిగే సదానందం గౌడ్, ములుకల కనకరాజు,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కాముని ఉమేష్ చంద్ర, మల్లారం గ్రామ సర్పంచ్ చంచు జ్యోతి ఆంజనేయులు, సికింద్లాపూర్ సర్పంచ్ మొసర్ల జయవర్ధన్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఇట్టబోయిన శ్రీనివాస్,ఎంపిటిసి బాలయ్య, బారాస మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు ఆకుల సుశీల, నాయకులు ముక్కీస సత్యనారాయణ రెడ్డి,జంగిటి శ్రీనివాస్,సామల మధు,మిట్టపల్లి గణేష్,మండల మహిళా ఉపాధ్యక్షురాలు గాంధారి సరోజన,కార్యదర్శి రేగుల శివవ్వ, కనకవ్వ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల పతాకాలు అమలు చేస్తుంది

## అదికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీ దామోదర్ రాజనర్సింహ



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల పతాకాలు అమలు చేస్తుంది అంతేకాకుండా అదికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీ అని అందోల్ నియోజవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి దామోదర్ రాజనర్సింహ అన్నారు అదివారం నాడు ఎన్నికల ప్రచారం నిర్వహించారు మండలంలో దౌల్తాబాద్ సిరూర్ మహబత్ పూర్ షాపూర్ పాంపాడ్.నాగ్వర్ వివిధ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు అనంతపురం వారు మాట్లాడుతూ ప్రజలు అలోచించి కాంగ్రెస్ పార్టీ కి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈయొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు అంజయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింహులు, మండల యూత్ అధ్యక్షుడు ప్రభాకర్, మండల యూత్ అధ్యక్షుడు మాజీ అధ్యక్షుడు బాసిత్ పటేల్, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య



## రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా వెంకటేశం



అమీన్ పూర్ మేజర్ న్యూస్ ; అమీన్ పూర్ మండల శాఖను 2022-2025 కొరకు ఏర్పాటు చేయనైనది. ఆదివారం సాయంత్రం బృదావన్ టీచర్స్ కాలనీ అమీన్ పూర్ నందు సి.హెచ్.రాములు ఎన్నికల అధికారి మరియు బి.మురళీదర్ సంగారెడ్డి జిల్లా ఉద్యోగుల సంఘ ప్రధానకార్యదర్శి ఎన్నికల పరిశీలకుల అద్వర్యములో జరిగిన సమావేశములో. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండలం అమీన్ పూర్ శాఖ కార్యవర్గమును సభ్యులెల్లరూ ఏకగ్రీవముగా ఎన్నుకున్నారు. కార్యవర్గం 1)అధ్యక్షులుయం.వెంకటేశం2)కార్యదర్శి. కే.నాగభూషణం. 3)కోశాధికారి. వై.రమేశ్. గౌరవ అధ్యక్షులుగా జే.ప్రభాకర్ 4)అసోసియేటివ్ అధ్యక్షులు-జి.లింగం. 5)ఉపాధ్యక్షులు. (1)వి.పుల్లారావ్. (2)-శ్రీమతి డి.సావిత్రి. 6)ఆర్గనైసింగ్ కార్యదర్శులు. (1) సి.హెచ్.అంబాదాస్. (2) శ్రీమతి ఉమామహేశ్వరి. 6) పబ్లిసిటీ కార్యదర్శి.జే.మోహన దాస్. పై తొమ్మిది మందితో కార్యవర్గ ప్రమాణస్వీకారం చేయించనైది. ముఖ్య అతిథిగా వచ్చిన రాష్ట్ర సెక్రెటరీ జనరల్ చిల్వరి చంద్రశేఖర్ సంఘ ఆశయాలను మరియు రిటైర్డ్ ఉద్యోగులకు సంఘం చేస్తున్న అనేక విషయాలను వివరించారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు యం.వెంకటేశం మాట్లాడుతూ సంఘ నియమావళికి లోబడి సభ్యులకు సేవచేస్తానని జిల్లాలో అమీన్ మండలానికి మంచి పేరు తెస్తానని అన్నారు.ఈకార్యక్రములో సంగారెడ్డి అధ్యక్షులు నర్సారెడ్డి,నవాభ్ రెడ్డి,జగధీశ్వర్ చక్రపాణి. తదితరులు పాల్గొన్నారు. అనంతరం యస్.నాగేశ్వర్ రావ్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసినది.

## నోటుకి ఓటు అమ్ముకుంటే భవిష్యత్తు అధోగతే..!

### జైభారత్ జస్ట్ ఓట్ : క్యాంపెయిన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖదిజ్ఞాసి సత్యనారాయణ గోల

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి : ఎన్నికల్లో రాజకీయ నాయకుల ధనప్రలోభాన్ని, ఓట్ల కొనుగోలును ఎండగడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణపట్ల ఓటర్ల బాధ్యతను చాటిచెపుతూ జైభారత్ 'జస్ట్ ఓట్ క్యాంపెయిన్'ను తెలంగాణ వ్యాప్తంగా ఉధృతంగా చేపడుతున్నామని జైభారత్ జస్ట్ ఓట్ క్యాంపెయిన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖదిజ్ఞాసి సత్యనారాయణ గోల, తెలిపారు. ఎన్నికల్లో రాజకీయనాయకులు చూపే డబ్బు ఎరకు ఆశపడితే మరో ఐదేళ్ల పాటు మోసపోవడం ఖాయమని అన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా పోటీచేసే అభ్యర్థుల నైతికవర్తన, అర్హత, నిబద్ధత, సమర్థత మొదలైన వాటిని వివేచించి మాత్రమే అభ్యర్థిని ఎన్నుకోవాలని సూచించారు. సంగారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ భవనంలో 'ధనస్వామ్యాన్ని బద్దలు కొట్టండి ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టండి' ఓటు అమ్ముకుంటే బ్రతికున్నా శవంతో సమానం పోస్టర్లను జైభారత్ జస్ట్ ఓట్ క్యాంపెయిన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖదిజ్ఞాసి సత్యనారాయణ గోల, జైభారత్ జాతీయ కార్యదర్శి ఖదిజ్ఞాసి లోక్ నాథ్, రాష్ట్ర కార్యదర్శులు ఖదిజ్ఞాసి సుధాకర్, ఖదిజ్ఞాసి వీరయ్య, ఖదిజ్ఞాసి ఇమ్మయ్య, ఖదిజ్ఞాసి గణేష్ లు ఆవిష్కరణ చేశారు. జైభారత్ జస్ట్ ఓట్ క్యాంపెయిన్ రాష్ట్ర కార్యదర్శి ఖదిజ్ఞాసి సుధాకర్ మాట్లాడుతూ ధనప్రవాహం వెల్లువలా ప్రవహిస్తున్న ప్రస్తుత ఎన్నికల వ్యవస్థ ద్వారా నిరుపేద వర్గాలు చట్టసభల్లోకి అడుగుపెట్టగలమని కనీసం కలలోనైనా ఊహించే పరిస్థితి లేదన్నారు. ప్రజాస్వామ్యం ధనస్వామ్యంగా మారిపోయిన ఇలాంటి వికృత వ్యవస్థ కోసమా గాంధీ, నెహ్రూ, అంబేద్కర్ వంటి మహనీయులు జీవితాలు అర్పించిందని ప్రశ్నించారు. ధనిక నాయకులు ఒక్కో నియోజకవర్గంలో గెలుపుకోసం కోట్లకు కోట్లు డబ్బుని ఎరగా వేస్తుంటే, సామాన్యులు పోటీచేసే దిశగా కన్నెత్తి చూసే పరిస్థితి లేదని ఆందోళన వ్యక్తం చేశారు. జైభారత్ జస్ట్ ఓట్ క్యాంపెయిన్ రాష్ట్ర కార్యదర్శి ఖదిజ్ఞాసి వీరయ్య మాట్లాడుతూ నాయకుల డబ్బు ప్రలోభానికి లోనైతే ఓటర్లమైన మనం చిల్లరదొంగల కంటే హీనమైపోతామని, అప్పుడు మన ఓట్లతో గెలిచే నాయకులు గజదొంగలై దేశాన్ని కళ్లముందే దోచుకుపోతారని అన్నారు. నాయకులు విసిరే డబ్బుకి మనం ఆశపడుతున్నామంటే- భవిష్యత్తులో ఆ నాయకులు పాల్పడబోయే అవినీతికి మనమే లైసెన్స్ ఇచ్చినట్టవుతుందని హెచ్చరించారు. జైభారత్ ఎస్సీ పోరాట వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గణేష్ గల్ల మాట్లాడుతూ కులనిర్మూలన, మతసామరస్యం కోసం లక్షలాది మందిని కదిలిస్తూ ఎన్నో పోరాటాలు నిర్మించిన జైభారత్ ప్రజాస్వామ్య పరిరక్షణ పట్ల తన వంతు గురుతర బాధ్యతగా జస్ట్ ఓట్ క్యాంపెయిన్ను వినూత్నమైనరీతిలో రూపొందించిందని తెలిపారు. నోటుకి ఐదేళ్ల భవిష్యత్తుని అమ్మిన మనిషి శవంతో సమానం - నాయకులు పోస్తున్న మద్యానికీ, పడేస్తున్న నోటుకీ ఓటుని అమ్ముకుంటున్నందుకు సిగ్గులేదా అని ఓటర్లని పదునుగా ప్రశ్నిస్తూ లక్షలాది పోస్టర్లద్వారా, ఎన్నికలు జరిగిన ప్రతిచోటా ఓటర్లను జైభారత్ జాగృతం చేస్తూ వస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో జైభారత్ ఎస్సీ పోరాట వేదిక రాష్ట్ర అధ్యక్షులు కాశపాగ ఇమ్మయ్య, దుర్గ ప్రసాద్, ఎర్రోళ్ల పోచయ్య, పోతురజ్ పవన్ ప్రవీణ్ సంచుల ఎర్పుల రాజేందర్ లు ఉన్నారు.

## బిజేపి నుంచి బిఆర్ఎస్‌లోకి



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామానికి చెందిన అవుటి సిద్దన్న మరియు అందోల్ నియోజకవర్గం మున్నూరు కాపు ఉపాధ్యక్షుడు మరియు బిజేపి సీనియర్ నాయకుడు అదివారం నాడు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చంటి రాహుల్ కిరణ్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేయడం జరిగింది వారికి రాహుల్ కిరణ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు

ఈయొక్క కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బస్వరాజ్ పటిల్, ప్రధాన కార్యదర్శి శంకర్,మాజీ డిసిఎంఎస్సి చైర్మన్ సిద్దన్న పటిల్, టిఆర్ఎస్వి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారుతి,ఈ ఉపాధ్యక్షుడు మల్లేష్, యూత్ అధ్యక్షుడు అంజి, సర్పంచ్ నాగార్జున ఉపా సర్పంచ్ జైపాల్, నాయకులు విశ్వనాథం, తదితరులు పాల్గొన్నారు.

## కారు గుర్తుకు ఓటేద్దాం

### మహిపాల్ రెడ్డిని గెలిపిద్దాం : కేజేఆర్ ఆనందకృష్ణారెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఆద్వర్యంలో 100 మంది కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ లో చేరిక. కారు గుర్తుకు ఓటేద్దాం మహిపాల్ రెడ్డిని గెలిపిద్దామని ఆనంద్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం వినాయక నగర్ లో ఇంటింటా విస్రృత ప్రచారం నిర్వహించారు. బొల్లారంలోని వినాయక నగర్ కాలనీలో ఆదివారం ఉదయం బీఆర్ఎస్ కార్యాలయం దగ్గర కె జె ఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వందమంది టిఆర్ఎస్ పార్టీలో చేరారు. శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బొల్లారం మున్సిపల్ పరిధిలోని వినాయక నగర్ కాలనీ 14వ వార్డు ప్రచారం చేయడం జరిగింది. పటాన్చెరు అసెంబ్లీ బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి గూడెం మహిపాల్ రెడ్డి కి మద్దతుగా బి.ఆర్.ఎస్ నాయకులు, కె జె ఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి పెద్ద ఎత్తున ప్రచారాన్ని నిర్వహించారు. కారు గుర్తుకే ఓటేద్దాం.. మహిపాల్ అన్న'ను గెలిపిద్దాం...పటాన్చెరులో అభివృద్ధి, సంక్షేమ పాలన కొనసాగిద్దాం అంటూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఛట్ పూజల్లో పాల్గొన్న మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి



ం మేజర్ న్యూస్:బొల్లారం పారిశ్రామికవాడలోని బీహార్, ఒడిశా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ పూజా కార్యక్రమాలకు బి.ఆర్.ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పోచమ్మ బస్తీలోని సూర్య భగవాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఈ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థులు అఖండ విజయం సాధించి సీ.ఎం కేసీఆర్ నాయకత్వంలో మూడోసారి తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు కావాలని సూర్యభగవానుడిని కోరుకున్నట్లు చంద్రారెడ్డి తెలిపారు. ఛట్ పూజల సందర్భంగా ఆయా రాష్ట్రాల ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు చంద్రారెడ్డి గారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, స్థానిక నాయకులు సంపత్ రెడ్డి, వి.వరప్రసాద్ రెడ్డి , దిననాథ్ , జె.జె సింగ్ , శ్రీమన్నారాయణ , రాజారామ్ , లక్కన్ , అఖిలేష్ , శ్రీరామ్ తివారీ , మా అంబి మహిళా సేవా సమితి సభ్యులు, కాలనీవాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్‌తోనే సమగ్ర అభివృద్ధి

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- ప్రచారంలో దూసుకుపోతున్న కారు
- అసోసియేషన్, కులసంఘాలతో జోరుగా సమావేశాలు




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్పల్లి బిఆర్ఎస్ అభ్యర్థి మాధవరం కృష్ణారావు ఎన్నికల ప్రచారం గత నెల రోజులుగా నిర్విరామంగా కొనసాగుతోంది. ఎన్నికల తేదీ దగ్గర పడుతుడడంతో బిఆర్ఎస్ పార్టీ తన ప్రచారాన్ని మరింత ముమ్మరం చేసింది. దీంతో బిఆర్ఎస్ అభ్యర్థి మాధవరం కృష్ణారావు ఓ వైపు కాలనీ అసోసియేషన్లు, కుల సంఘాలతో సమావేశాలు నిర్వహిస్తూనే, మరో వైపు పాదయాత్రలు, రోడ్ షో లు నిర్వహిస్తున్నారు. ప్రచారంలో భాగంగా ఆదివారం బాలానగర్ డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ రవీందర్ రెడ్డితో కలిసి రాజు కాలనీ, వినాయక్ నగర్, ఫిరోజ్ గూడ, దిల్ కుష్ నగర్ లలో రోడ్ షో నిర్వహించారు. భారీ సంఖ్యలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ర్యాలీలో పాల్గొని ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా చేసిన అభివృద్ధిని, ఇప్పటి వరకు ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను చూసి తనకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. తనకు ఓటు వేసి గెలిపిస్తే నియోజవర్గాన్ని మరింత అభివృద్ధి చేయటంతో పాటు, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన నియోజకవర్గ ప్రజలను కోరారు. ....

## ఉప్పల్‌లో బిజెపి నాయకులు కార్యకర్తలు ఇంటింటి ప్రచారం



ఉప్పల్ మేజర్ న్యూస్ : లక్ష్మీనారాయణ కాలనీ లో ఉప్పల్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ కి మద్దతుగా ఉప్పల్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు రెడ్డి గారి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శక్తి కేంద్రం ఇంచార్జ్ బసవరాజ్ బూతులలో ఇంటింటి ప్రచారం చేశారు, ప్రభాకర్ కి ఓటు వేయాల్సిందిగా ప్రజలను అభ్యర్థించారు, ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని తెలిపారు ప్రభాకర్ కి కాలనీవాసులు పూర్తి మద్దతు తెలియజేయడం కలిగిస్తుందన్నారు , నవంబర్ 30 తారీకు నా జరిగే ఎన్నికల్లో ప్రజలు కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి ఉప్పల్ నియోజకవర్గంలో మరో మారు ఎన్ వి ఎస్ ప్రభాకర్ని గెలిపించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి సింగారం కార్తీక్, బిజెపి ప్రధాన కార్యదర్శులు గౌరిగి వెంకటేష్,వర్కల రాజేందర్ గౌడ్, బూత్ అధ్యక్షులు నరసింహ, రమేష్ వంజరి, మహిళా మోర్చా జిల్లా కోశాధికారి మద్దెల పద్మ, డివిజన్ మహిళా అధ్యక్షురాలు శ్రీరామ్ జ్యోతి, మైనార్టీ మోర్చా జిల్లా కోశాధికారి శ్రీధర్ల జాన్,యువమోర్చా నాయకులు విజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్‌లో బీఆర్ఎస్ ప్రభంజనం

- కదం తొక్కుతున్న కంటోన్మెంట్
- వార్డు 2లో లాస్యనందిత పాదయాత్ర
- పాదయాత్రకు విశేష స్పందన
- భారీ ఎత్తున తరలివచ్చిన జన ప్రభంజనం
- సంపూర్ణ మద్దతు ప్రకటించిన మైనార్టీలు, మహిళలు

సికింద్రాబాద్ మేజర్ న్యూస్; కంటోన్మెంట్ ను అభివృద్ధి పథంలో నడిపించిన గులాబీ పార్టీ వైపే జనమంతా ఉన్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యేఅభ్యర్థి లాస్యనందిత తెలిపారు. ఎన్ని పార్టీలున్నా... ప్రజలంతా గులాబీజెండాకు జై కొడుతున్నారని స్పష్టం చేశారు. ఈ మేరకు సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం 2వ వార్డు పరిధిలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత పాదయాత్ర చేపట్టారు. రసూల్ పురా, ఇందిరమ్మ నగర్, శ్రీలంక బస్తీలో ఇంటింటికీ తిరిగి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా లాస్యనందితకు స్థానిక ప్రజలు అద్వితీయమైన స్వాగతం పలికారు. డప్పుదరువులతో ఆ ప్రాంతం హోరెత్తింది. జై కేసీఆర్, జోహార్ సాయన్న నినాదాలు మిన్నంటాయి. లాస్యనందితను స్థానిక ప్రజలు భారీ గజమాలతో సత్కరించారు. వార్డు 2 పరిధిలోని పలుచోట్ల ఎక్కడికెళ్లినా లాస్యనందితకు అద్భుత స్పందన లభించింది. ముఖ్యంగా మైనార్టీలు, మహిళలు ఆమెకు సంపూర్ణ మద్దతు పలికారు. శాలువాలతో సత్కరించి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా లాస్యనందిత మాట్లాడుతూ కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధి మరింత వేగవంతం కావాలంటే బీఆర్ఎస్ కే ఓటేయాలని కోరారు. అభివృద్ధి, సంక్షేమమే తమ ధ్యేయమన్నారు. ఇతర పార్టీల నేతలు ఎన్ని కుట్రలు చేసినా జనమంతా తమ వెంటే ఉన్నారని స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ ఆశీర్వాదం.. దివంగత ఎమ్మెల్యే సాయన్న చేసిన మంచి పనులే తనను గెలిపిస్తాయన్నారు. అందరి ఆశీర్వాదంతో భారీ మెజార్టీతో గెలిచి, కంటోన్మెంట్ అభివృద్ధికి పాటుపడతానని లాస్యనందిత వెల్లడించారు. ఈ



పాదయాత్రలో బెవరేజెస్ కార్పొరేషన్ ఛైర్మన్ గజ్జెల నాగేశ్, సీనియర్ నాయకులు దేవేందర్, టీఎన్ శ్రీనివాస్, ముజాయిద్ ఖాన్, నరేశ్, ముక్రం, కుమార్, ఆంజనేయులు, రఫీక్, రవూఫ్, శ్రీనివాస్, మోయిస్, ఇలియాస్, కలీం, నుమాన్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన గెలుపు కోసం వెంకటలక్ష్మి ప్రచారం



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: కూకట్ పల్లి నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ బలపరిచిన జనసేన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ గెలువును కాంక్షిస్తూ బిజెపి మహిళా మోర్చా డివిజన్ అధ్యక్షురాలు వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి ప్రచారం చేస్తూ జనసేన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ను గెలిపిస్తే భవిష్యత్తులో కూకట్ పల్లి నియోజకవర్గం ఆదర్శంగా ఉంటుందన్న సంకేతాలు ఇస్తూ ప్రచారాన్ని చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో అవినీతి ఒక్కెత్తతే కూకట్పల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేస్తున్న అరాచకాలు తీవ్రంగా ఉన్నాయని అన్నారు. రాబోయే ఎన్నికల్లో జనసేన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ను గెలిపించి కూకట్ పల్లి ప్రజలకు స్వేచ్ఛాయుత వాతావరణాన్ని కల్పించాలని కోరారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాబోయే రోజుల్లో కీలక రాజకీయాల్లో ఉంటారని తెలిపారు.

## విశాల్‌గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : 132 జీడిమెట్ల విలేజ్ పరిధిలోని వెంకన్నహిల్స్ అసోసియేషన్ సభ్యులు స్వచ్ఛందంగా విచ్చేసి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కె.పి. విశాల్గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా విశాల్గౌడ్ మాట్లాడుతూ తమ ఆధ్వర్యంలో కాలనీలో చేసిన అభివృద్ధి గురించి వివరిస్తూ తదుపరి జరగాల్సిన అభివృద్ధి పనులపై భరోసా ఇచ్చారు. గతంలో సహకరించినట్టుగానే ఇకముందు కూడా వెంకన్న హిల్స్ కాలనీవాసులకు సహకరిస్తూ అందుబాటులో ఉంటానన్నారు. ఈ నెల 30వ తేదీన జరిగే శాసనసభ ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటువేసి కొలన్ హన్మంత్రెడ్డిని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు. భరగోని గణేష్గౌడ్, వి. ఇంద్రసేనారెడ్డి, డా. రమేష్, ఎం. రవి, దొంతి తిరుపతిరెడ్డి, కృష్ణమూర్తి, పి. మల్లేష్, ఎం.శ్రీనివాస చారి, జి. వెంకటరమణ రాజు, సత్యనారాయణ తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## కొలన్ హన్మంత్ రెడ్డి కోసం ప్రచారం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ గెలువు కోసం ప్రతిరోజు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పాదయాత్ర చేస్తూ, కార్యాలయాలు ఓపెన్ చేస్తూ కార్యకర్తల్లో చైతన్యం నింపుతూ ముందుకు సాగుతున్నారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి. ఇందులో భాగంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కి చెందిన 14 వ డివిజన్ లోని వెంకటరాయ నగర్ కాలనీ ఇంచార్జ మామిళ్ళపల్లి శ్రీనివాసరావు ఏర్పాటు చేసిన కార్యాలయాన్ని నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు మాట్లాడుతూ మనమందరం కలిసి పార్టీని మన నాయకుడిని ఎట్టి పరిస్థితుల్లో గెలిపించుకోవాలని కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని చెప్పారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా జర్నలిస్ట్ కాలనీ, పార్వతి విల్లాస్ లో పాదయాత్ర చేస్తూ ప్రతి ఇంటికి కరపత్రాలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ హామీలను తెలియజేసి ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళా అధ్యక్షురాలు ఇందిరా, 14 డివిజన్ ఇంచార్జ్ మామిళ్ళపల్లి శ్రీనివాసులు, వర్మ రాజ్, మందూరి పరమేష్, లక్ష్మారెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు దామా రామారావు, కొమ్మి చిరంజీవి, సుబ్బారావు సిహెచ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బిజెపి నిఫెస్టోలు జూట మాటలు మేనిఫెస్టో : రావుల శ్రీధర్ రెడ్డి

18



ఉప్పల్ మేజర్ న్యూస్ :కాంగ్రెస్ బిజెపి మోసపూరిత హామీలను తిప్పికొడతా మని వారి మేనిఫెస్టో అన్ని జూట మానిఫెస్టోలుగా ఉన్నాయని ఉప్పల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నాడు రామంతపూర్ లోని బాబు యాదవ్ కార్యాలయం లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి కాంగ్రెస్ పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు , ఇంకా మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు, గత తొమ్మిదేళ్లు తెలంగాణ ఎంత అభివృాఎద్ధి చెందిందో వీరి కంటికి కనబడడం లేదా , వీరి మేనిఫెస్టోలో పొందుపరిచిన మోసపూరిత హామీలను ప్రజలు నమ్మబోరు అని ఆయన అన్నారు , కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడానికి అయింది 90 వేల కోట్ల అయితే లక్ష కోట్లు రెండు లక్షల కోట్ల అవినీతి జరిగిందని నిరాధారమైన ఆరోపణ చేస్తూ పబ్బం గడువుకుంటున్నారు, ఒకపక్క కేంద్ర మంత్రులు స్వయంగా కాళేశ్వరం ప్రాజెక్టు ఎక్కడ అవినీతి జరగలేదని చెప్తుంటారు తెలంగాణ రాష్ట్రంకు వచ్చే అవినీతి జరిగిందని మీరే చెప్తారు ఇక్కడే వీళ్ళ ద్వంద వైఖరి అర్థమవుతుందని ఆయన అన్నారు , ఇప్పటికే హైదరాబాద్ చుట్టుపక్క ప్రాంతాల్లో లక్ష డబల్ బెడ్ రూమ్ లు ఇచ్చిన ఘనత కేసిఆర్ కు దక్కుతుందని ఆయన అన్నారు రానున్న రోజుల్లో మరో లక్ష డబల్ బెడ్ రూమ్ ఇల్లులు ప్రజలకి ఇస్తామని తెలిపారు బిఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన అభివృాఎద్ధి సంక్షేమ పథకాలను ఇతర రాష్ట్రాల వారు కాపీ కొడు తున్నారని ఆయన తెలిపారు , గత తొమ్మిదేళ్లు లో భారతదేశంలో తెలంగాణ ప్రాంతంలో జరిగినంత అభివృాఎద్ధి ఎక్కడ జరగలేదని ఆయన గుర్తు చేశారు ఎన్నో పారిశ్రామి వాడలు సాఫ్ట్వేర్ కంపెనీలు తెచ్చి ఎంతోమంది యువతకి ఉపాధి కల్పించిన ఘనత తెలంగాణ ప్రభుత్వందని ఆయన అన్నారు కాంగ్రెస్ బిజెపి దొంగ హామీలను మోస పూరిత విధానాలను తిప్పి కొడతామని అన్నారు, ఉప్పల్ నియోజకవర్గం బండారు లక్ష్మారెడ్డిని గెలిపించి కెసిఆర్ కు బహుమతిగా ఇస్తామని వెల్లడించారు యువత అధైర్య పడవద్దని గెలిచేది బిఆర్ ఎస్ పార్టీ అని హ్యాట్రిక్ విజయం ఖాయంమని ఆశాభావం వ్యక్తంచేశారు బిఆర్ ఎస్ పతకాలను గడప గడపకు చెరవేయలని యువతకు పిలువు నిచ్చారు.

# ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రానికి శ్రీరామరక్ష

## మంత్రి సబితా ఇంద్రారెడ్డి



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనే రాష్ట్రానికి శ్రీరామ రక్షా అని విద్యాశాఖ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డిఅన్నారు. ఆదివారం ఆర్కే పురం డివిజన్హరి పురి కాలనీ కాలనీ కి చెందిన దాదావు 100 మంది నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ ఆధ్వర్యంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో చేరారు. వారికి మంత్రి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించింది. ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ఈ పదేండ్ల కాలంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృాఎద్ధిని చూసి వివిధ పార్టీకి చెందిన నాయకులు పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో నిరంతర అభివృాఎద్ధి కొనసాగాలంటే మరోసారి మీ అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని కోరారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా నియోజకవర్గానికి ప్రవేట్ సంస్థలను తీసుకువచ్చి నిరుద్యోగ యువతకు ఎంతో ఉపాధి అవకాశాలు కల్పించమన్నారు. రాష్ట్రానికి కెసిఆర్ శ్రీరామరక్షాన్ని అన్నారు. నాయకులు గొడుగు శ్రీనివాస్,చేరిన వారిలో బాబా గౌడ్, సాగర్ ,అనిల్ ,మహ్మద్ అజీమ్, మహమ్మద్ హజారుద్దీన్ ,అబ్దుల్ నాది ,యూసుఫ్ పాషా, చంద్రారెడ్డి, రవీందర్, ఆదిత్య, వంశీ ,మహమ్మద్ రఫీ పెద్ద ఎత్తున చేరారు.

# అధికార పార్టీ మాయమాటలను నమ్మొద్దు..

**-ఖైరతాబాద్ అసెంబ్లీ బిజెపి అభ్యర్థి చింతల రామచంద్రరెడ్డి - జూబ్లీహిల్స్ డివిజన్,ఇందిరానగర్ బస్తీలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం**





జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్; అధికార పార్టీ మాయమాటలను నమ్మొద్దని ఖైరతాబాద్ అసెంబ్లీ బిజెపి అభ్యర్థి చింతల రామచంద్రరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం జూబ్లీహిల్స్ డివిజన్,ఇందిరానగర్ బస్తీలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా చింతల మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చని ముఖ్యమంత్రి కేసీఆర్ ను గద్దె దించాలని, తెలంగాణలో సాధికారత బిజెపి పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులు జీహెచ్ఎంసి చేరాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ రావాలన్నారు. బిజెపికి మద్దతుగా కమలం పువ్వు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక డివిజన్ బిజెపి నాయకులు,కార్యకర్తలు, మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో యూసుఫ్గూడ లక్ష్మీ నర్సింహ నగర్కు చెందిన యువకులు



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్; జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్ క్యాంపు కార్యాలయం లో యూసుఫ్గూడ కార్పొరేటర్ రాజ్కుమార్ పటేల్ రాజేష్ అద్వర్యం లో యూసుఫ్గూడ డివిజన్ లక్ష్మి నర్సింహ నగర్ కు చెందిన యువకులు మాగంటి గోపీనాథ్ సమక్షం లో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. వారందరు కి రోల్ మోడల్ గా మాగంటి గోపీనాథ్ ఆకర్షిస్తున్నారని తెలిపారు. మాగంటి గోపీనాథ్ 50 మంది సభ్యులు కి బిఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. మాగంటి గోపీనాథ్ మాట్లాడుతూ అందరు తప్పని సరిగ్గా ఓటు హక్కు ని వినియోగించుకోవాలని, దేశానికి నిజమైన నాయకుడు ఎంతో అవసరం అని, సరైన వారిని గెలిపించి రాష్ట్రాభివృాఎద్ధికి కృాఎషి చేయాలన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం మొత్తం గులాబీమయం తో ముందుగానే విజయ సంకేతాలు తెలువుతున్నట్టు పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ లో చేరినవారు వెంకటేష్ గౌడ్, మురళి మోహన్ గౌడ్, సత్యమ్మ, సుశీల, దయానంద్, రాజు, మల్లేష్, శివ, సాయి, మిత్ర బృాఎందం ఉన్నారు. ఈ కార్యక్రమంలో యూసుఫ్గూడ కార్పొరేటర్ రాజ్కుమార్ పటేల్, డివిజన్ అధ్యక్షుడు సంతోష్ ముధిరాజ్, మాజీ డివిజన్ అధ్యక్షుడు బసవరాజు తధితరులు పాల్గొనారు.

# ఎల్బీనగర్ ప్రజల్లారా ఒక్కసారి అవకాశం ఇవ్వండి



**-మీకు సేవకుడినై మీ రుణం తీర్చుకుంటా -రాజ్యాధికారం మన అందరి సొత్తు**

**-డబ్బు -మద్యం నేటి రాజకీయాలను ప్రభావితం చేస్తున్నాయి**

**-ఎల్బీనగర్ నియోజకవర్గం స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి వీర భోగ వసంత రాయలు**

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని బి అర్ స్ ప్రభుత్వాలు గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉండి, కార్పొరేట్లకు, పెట్టుబడిదారులకే, మేలు చేశాయని, పేదలను పట్టించుకున్న పరిస్థితి లేదని ఎల్బీనగర్ ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థి సామాజిక కార్యకర్త వీరబోగ వసంత రాయలు విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ల కు కట్టపెట్టడమే కాక, పెట్రోల్, డీజిల్, గ్యాస్, ధరలను పెంచి, జివిస్టి పేరుతో పన్నులు వేసి, పేద ప్రజలు నిత్యావసర సరుకులు కొనలేని దౌర్భాగ్య పరిస్థితి కల్పించిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణా రాష్ట్రంలో బి అర్ స్ ప్రభుత్వం ఈ పదేండ్ల కాలంలో ఏ ఒక్క పేద, బడుగు బలహీనర్గాల వారికి, రేషన్ కార్డులు, పక్క ఇండ్లు నిర్మించి ఇచ్చిన దాఖలాలు లేవని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృాఎతి, ఉద్యోగాలు, ఇవ్వడంలో మోసం చేశారని అన్నారు. మళ్ళీ కొత్త హామీలతోముందుకు వస్తున్నారని, నమ్మి మోసపోవద్దని కోరారు. నేను 20 సంవత్సరాలుగా వైద్య వృాఎత్తిలో కొనసాగుతూ సామాజిక కార్యకర్తగా పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. నేడు రాజకీయాలు భ్రష్టు పట్టిపోయాయని మద్యం డబ్బులు ప్రభావితం చూపిస్తున్నాయని అన్నారు. వాటి నుంచి ఓటర్లు బయటికి వచ్చి సమాజ శ్రేయస్సు కొరకు సేవకుడిలా పనిచేసే ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవాలని కోరారు. ప్రజాసేవ చేయాలను తలంవుతో ప్రజల ముందుకు వచ్చానని నేడుఅధికారం సొత్తుగా మారిందని, తిరగరాసి రాజ్యాధికారం అందరి సొత్తుగా మార్చుకోవాలని తెలిపారు. నేటి ప్రభుత్వాలు యువతకు ఉపాధికల్పించడంలో విఫలమైనాయని, విద్య వైద్యం పేదలకు అందని ద్రాక్షగా మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై ఉద్యమాలు ప్రజలగొంతు వినిపించేందుకు, చట్ట సభల్లో పాలకులను నిలదీసేందుకు చట్టసభలకు, పంపాలని ప్రజలను కోరారు. పోలింగ్ బూతులు దాకా వారిని తీసుకువచ్చి, ప్రత్యర్థి వర్గాలు వారికి కలిగించే అనేక అద్భుత కల్పనలను, వారికి కలిగించే భ్రమలను చెదరగొట్టి, వారితో నాకు కేటాయించిన కుట్టు మిషన్ గుర్తుపై ఓట్లు వేయించి, నన్ను అఖండ మెజారిటీతో గెలిపించగలరని మరొక్కసారి చేతులు జోడించి మొక్కుతూ, శిరస్సు వంచి వేడుకుంటూ, మిమ్మల్ని అందరిని కోరుతున్నాను

# మలక్ పేట్ గడ్డపై కాషాయం జెండా...



హైదరాబాద్ మేజర్ న్యూస్ : తమ ఓటు కమలం గుర్తుకు ఓటు వేసి మలక్ పేట్ గడ్డపై కాషాయం జండా ఎగరవేయాలని మలక్ పేట బీజెపి అభ్యర్థి సం రెడ్డి సురేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం ముసారం భాగ్ డివిజన్లోని ఇంద్రానగర్ బస్తీలలో పర్యటించారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఎంఐఎం ఆగడాలకు అడ్డు కట్ట వెయ్యాలంటే బిజెపికి ఓటు వేసి గెలిపించాల్సిందిగా చెప్పారు గత 15 సంవత్సరాలుగా ఎంఐఎం అభ్యర్థి మలక్ పేట్ నియోజకవర్గం ఎలాంటి అభివృాఎద్ధికి నోచుకోలేదని ప్రజలకు సంక్షేమ పథకాలు అందలేదని ఆరోపించారు. ఈసారి కచ్చితంగా మలక్ పేట్ లో కాషాయం జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# కారుకు వస్తే... చీకటి పాలన

- చేయి వస్తే... జీవితాల్లో వెలుగులు
- ఆరు గ్యారంటీలు... ప్రజాభివృద్ధికే..!

## : కాంగ్రెస్ ఏమ్మెల్యే అభ్యర్థి చంద్రశేఖర్



జహీరాబాద్ మేజర్ న్యూస్ :ప్రజాజీవితాల్లో వెలుగులు నింపాలని, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటిలను తీసుకువచ్చిందని జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఏమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఏ. చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం మోగుడంపల్లి మండలంలోనీ వివిధ గ్రామాలలో వస్తున్న మీ కోసం ఎన్నికల ప్రచారంలో ప్రజలను ఉద్దేశించి చంద్రశేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీనీ గెలిపించాలని తనను ఆదరించి ఆశీర్వదించాలని, స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ, తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన పార్టీకి అవకాశం ఇవ్వాలని అన్నారు. తెలంగాణ ప్రజల ఆశయాన్ని నెరవేర్చి ప్రత్యేక తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ కు అవకాశం ఇవ్వాలని కోరారు. తెలంగాణ అభివృద్ధి జరగాలంటే తెలంగాణలో ప్రభుత్వ మార్పు జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాద్యమన్నారు. 6 గ్యారెంటీలతో ప్రజలకు లబ్ది చేకూరుతుందని రాష్ట్రంలోని ప్రజలు సంతోషంగా కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని తెలిపారు. ప్రజా జీవితాల్లో వెలుగులు నింపాలని కాంగ్రెస్ ఆరు గ్యారెంటిలను తీసుకువచ్చింది కాంగ్రెస్ పార్టీ పేదలకు అండగా ఉండి స్వర్గీయ ప్రధాని ఇందిరాగాంధీ సిలింగ్ యాక్టు తీసుకొచ్చి పేదలకు భూమి ఇచ్చి పట్టాలు అందజేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. నీరు పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం భూమి ఇస్తే బిఆర్ఎస్ ప్రభుత్వం ఆ భూమిని లాక్కుంటుందని దుయ్యబట్టారు. కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటు జరిగిన నాటి నుండి పేద ప్రజలు గోస పడుతున్నారు.నియోజవర్గంలోని ఫ్యాక్టరీలనుండి వచ్చే నిధులను అక్రమంగా సిద్దిపేటకు తరలించి సిద్దిపేటను అభివృద్ధి చేసుకున్నారు. కానీ జహీరాబాద్ అభివృద్ధికి మాత్రం మొండి చెయ్యి చూపించారని ఆరోపించారు. కృష్ణ, గోదావరి నది జలాలతో లక్ష ఎకరాలకు సాగు నీరు అందిస్తామని చెప్పిన కేసిఆర్ జహిరాబాద్ నియోజకవర్గానికి చుక్క నీరు ఇవ్వలేదని, ఇంటికో ఉద్యోగం పేరుతో నిరుద్యోగులను మోసం చేశారని మండిపడ్డారు. రుణమాఫీ పేరుతో రైతుల పొట్ట కొట్టినారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే జహీరాబాద్ అభివృద్ధి జరిగిందని తొమ్మిదిన్నర సంవత్సరాలు రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబం అభివృద్ధికి నిధులు మంజూరు చేసుకున్నారని, కానీ జహీరాబాద్ అభివృద్ధిని మాత్రం పట్టించుకోలేదని దుయ్యబట్టారు. నవంబర్ 30 న జరిగే ఎన్నికల్లో చెయ్యి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మొగుడంపల్లి మండల అధ్యక్షులు మాక్సూద్ భాయ్, ఎంపీపీ గుండరెడ్డి,జడ్పీటీసీ నాగిశెట్టి, ఎంపీటీసీలు, సర్పంచ్ లు మరియు మొగడంపల్లి ఆశప్ప, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ఊపందుకున్న బీఆర్ఎస్ ఇంటింటి ఎన్నికల ప్రచారం

ఝరాసంగం,మేజర్ న్యూస్: ఝరాసంగం మండలంలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారాన్ని తలపించే విధంగా శాసనసభ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. జహీరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మాణిక్ రావుకు మద్దతుగా బీఆర్ఎస్ శ్రేణులు ముమ్మరంగా ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఉదయం లేచింది మొదలు రాత్రి వరకు తమ అభ్యర్థి గెలుపు కోసం బీఆర్ఎస్





నాయకులు,కార్యకర్తలు,పార్టీ ప్రజాప్రతినిధులు గెలుపు కోసం చెమటోడ్చి ప్రచారాన్ని చేపడుతున్నారు.ఆదివారం ఝరాసంగం మండలంలోని పొట్టి పల్లి ,కుప్పా నగర్, తుమాన్ పల్లి,గుంత మర్పల్లి, ఈదులపల్లి, ఝరాసంగం,బొపాన్పల్లి తదితర గ్రామాల్లో ముమ్మరంగా బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా ఎన్నికల ప్రచారం చేపట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు చేపట్టి అభివృద్ధి చేసిందని బీఆర్ఎస్ శ్రేణులు ప్రజలకు వివరించాయి. ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో తో ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. సీఎం కేసీఆర్ మాట ఇచ్చారంటే ప్రజల కోసం తప్పకుండా పథకాలు అమలు చేస్తారని కాంగ్రెస్ మేనిఫెస్టో వట్టి భోకస్ అని వారు ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాదని ఉద్దేశంతో నాయకులు ఎవరికి వారు పథకాలను ప్రకటించుకొని అమలు చేస్తామని ఓట్ల కోసం ప్రగల్భాలు పలుకుతున్నారని విమర్శించారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే మాణికరావును మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ శ్రేణులు ప్రజలకు విజ్ఞప్తి చేశాయి.ఆయా కార్యక్రమాల్లో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకటేశం, సర్పంచుల ఫోరం అధ్యక్షులు జగదీశ్వర్, నాయకులు విజేందర్ రెడ్డి, నరసింహ గౌడ్,సిద్దన్న పాటిల్ మొగులయ్య ,బసవరాజ్, కిషన్, భోజ నాయక్, గణేష్, చంద్ర నాయక్,జీ నరసింహులు, లక్ష్మణ్ యాదవ్ నవాజ్ రెడ్డి ఇంకా ఆయా గ్రామాలకు చెందిన నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఆదరించండి.. బిఆర్ఎస్ పార్టీని గెలిపించండి

## బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి భూపాల్ రెడ్డి



పెద్ద శంకరంపేట, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని చూసి ఆదరించాలని, మూడోసారి ప్రజలు టిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని నారాయణఖేడ్ నియోజకవర్గ వీఆర్ఏ పార్టీ అభ్యర్థి భూపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం పెద్ద శంకరంపేట లో ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. టిఆర్ఎస్ పార్టీ చేపట్టిన ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు గడపగడపకు వెళ్లాయని ప్రజలు ఈ పథకాల ద్వారా లబ్ధి పొందారని వివరించారు.. అనంతరం కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ విగ్రా నీ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మూడోసారి ప్రజలందరూ టిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని.. నారాయణఖేడ్ ఎమ్మెల్యేగా భూపాల్ రెడ్డి ని గెలిపించాలని కోరారు.. మండలంలో అందరూ కలిసికట్టుగా పనిచేసి భూపాల్ రెడ్డి గెలుపు కోసం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మురళి పంతులు వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్, నాయకులు వేణుగోపాల్ గౌడ్, సుభాష్ గౌడ్, సురేష్ గౌడ్, మహంకాళి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# అందోలు గడ్డపై టిఆర్ఎస్ గెలుపు ఖాయం

## ఎలకుర్తి ఉప సర్పంచ్ యాదయ్య టిఆర్ఎస్ నాయకులు కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీని విడిచి బీఆర్ఎస్ లో చేరిక

టేక్మాల్ సూర్య మేజర్ న్యూస్ప.రిధిలోని ఏలకుర్తి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకుల సుమారు 70 నుంచి 80 మంది టిఆర్ఎస్ పార్టీ చేపట్టే సంక్షేమ పథకాలు అభివృద్ధిని చూసి అందోలు గడ్డపై టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్ గెలుపు ఖాయమని కాంగ్రెస్ పార్టీని విడిచి టిఆర్ఎస్ పార్టీలో చేరారు అనంతరం కిరణ్ కుమార్ మాట్లాడుతూ అందోలు టిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులే ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని రాబోయే రోజుల్లో కూడా టిఆర్ఎస్ పార్టీ మరెన్నో సంక్షేమ పథకాలు చేపడుతుందని పేద బడుగు బలహీన వర్గాల ప్రజలందరికీ టిఆర్ఎస్ పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటుందని కిరణ్ కుమార్ అన్నారు అదేవిధంగా కాంగ్రెస్ బిజెపి ప్రజలను మోసం చేసి మభ్య పెట్టే పథకాలను తీసుకువచ్చి సోమరి చేసే పథకాలను ముందుకు తీసుకువచ్చి రాబోయే రోజుల్లో ప్రజలు ఏమి చేయలేని స్థితిలోకి తీసుకువచ్చే పథకాలను తీసుకువచ్చి గాలిలో దీపాలు పెట్టే పథకాలుగా ఇష్టానుసారంగా మాట్లాడుతున్న కాంగ్రెస్ బిజెపి లను నమ్మొద్దని కిరణ్ కుమార్ అన్నారు అందోల్ గడ్డపై బిఆర్ఎస్ జెండా ఎగురవేస్తామని ఆయన అన్నారు బిఆర్ఎస్ పార్టీలో కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏలకుర్తి గ్రామ చెందిన కాంగ్రెస్ పార్టీ ఉపసర్పంచ్ నాయకులు చేరారు పార్టీలో చేరిన నాయకులు ఎర్రోళ్ల మల్లేశం, . ఎర్రోళ్ల దుర్గయ్య, . ఎర్రోళ్ల ప్రభాకర్, . ఎర్రోళ్ల మహేందర్, . మెట్టు సాయిలు, . మెట్టు మహేష్, . మెట్టు నర్సింలు, . శివమొల కిరణ్, . బేగరి బాలరాజ్, దూదేకుల మైబు, దూదేకుల యదుల్, దూదేకుల ఉజాం, . వడ్ల భాస్కర్, వడ్ల సతీష్ . గోలి సంతోష్ కుమార్, గోలి మహేష్ కందిపల్లి సంతోష్, . కందుపల్లి ప్రశాంత్ (ఔఖీఖీ) కాంగ్రెస్ వాటిని విడిచి బీఆర్ఎస్ లో చేరిన నాయకులు మాట్లాడుతూ అందోలు గడ్డపై బిఆర్ఐ జెండా ఎగరవేయడానికి కృషి చేస్తామని అన్నారు.

